# విశ్రాంత ఉపాధ్యాయని సుబ్బలక్ష్మమ్మ మృతి

### పలువురు నివాళులు





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 1**

విశ్రాంత ఉపాధ్యాయని రాపూరి సుబ్బలక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం స్వర్గస్తురాలైయ్యారు. సుబ్బలక్ష్మమ్మ జీవిత ప్రయాణం ఆమె అందించిన సేవలు అభినందనీయం. ఒకే వ్యక్తి తన జీవితంలో విభిన్న పాత్రలను సమర్థనీయంగా నిర్వహించి అటు విద్యారంగంలో ఇటు కుటుంభం ,అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకుంది. ఉత్తమ ఉపాధ్యాయనిగా విద్యార్థులభవిష్యత్తు ను తీర్చిదిద్దటమేకాకుండా విద్యారంగానికి ఆమె చేసిన సేవలుఎంతో మందికి స్ఫూర్తిదాయకం , ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులను చేయటంలో అమెకృషి మరువలేనిది , ఒకవైపు కుటుంభ భాద్యతలునెరవేస్తూనే వృత్తిపరంగా సమాజాసేవ, ఇల్లాలిగా , గురువుగా అమెసేవలు మరువలేనివి ఆమె స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోటికె రవీంద్రనాధ రెడ్డి , గౌరవాధ్యక్షులు సూరే కొండయ్య , సభ్యులు సూరే సుబ్రమణ్యం , పలువురు ఉపాధ్యాయులు తదితరులు సుబ్బలక్ష్మమ్మ భౌతికాయం పై పుష్ప గుచ్ఛముంచి ఘనంగా నివాళులర్పించారు.

## సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హసీనా షేక్.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 1**

కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని హనుమంత రాయుని పల్లె లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ హసీనా షేక్ సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జూన్ మాసానికి సంబంధించిన సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సోమవారం మండల వ్యాప్తంగా జరిగింది. కాగా హనుమంతరాయుని పల్లె గ్రామంలో కొమరోలు గ్రామ సచివాలయ సిబ్బంది నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు షేక్ హసీనా పాల్గొని లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఆ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కొమరోలు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 01**

గుడ్లూరులో జూన్ 17, 18 తేదీలలో జరుగు సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. మద్దిశెట్టి బాలయ్య అధ్యక్షతన సమావేశం జరుగగా, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోలు డీజిల్ ధరలు పెంచి, ప్రజలను ఇబ్బందులు పెడుతుందని, దీనిపై జూన్ 1 నుండి 7 వరకు మండలంలో కరపత్ర ప్రచారం చేస్తామని వాళ్లు తెలిపారు. జూన్ 9వ తేదీన గుడ్లూరులో రాస్తారోకో ఉంటుందని, ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల్ని సమస్యలపై చైతన్యవంతులను చేయడం కోసం, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడం కోసం, జూన్ 17, 18 తేదీలలో గుడ్లూరు, లింగసముద్రం పరిధిలో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని దీనికి, దాతలు సహకరించాలని సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఐఐటీ తిరుపతిలో ఇంటర్న్‌షిప్‌కు కందుకూరు ప్రకాశం విద్యార్థినుల ఎంపిక





**కందుకూరు, పెన్ పవర్ జూన్ 1**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) తుది సంవత్సరం విద్యార్థినులు కొత్తపల్లి సుప్రియ రోహిణి ప్రతిష్ఠాత్మక ఐఐటీ తిరుపతిలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఐఐటీ తిరుపతి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సెక్యూర్ అండ్ ఎఫిషియెంట్ విజన్ ఫర్ ఆటోనమస్ సిస్టమ్స్ ల్యాబ్లో ఈ ఇంటర్న్‌షిప్ నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యార్థినులకు అధికారిక ధృవీకరణ పత్రాలు అందాయి. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా కృత్రిమ మేధస్సు , మెషిన్ లెర్నింగ్ , డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, డ్రోన్ విజన్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, ఆటోనమస్ డ్రైవింగ్, ఫెడరేటెడ్ లెర్నింగ్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ పొందనున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, ప్రతిష్ఠాత్మక ఐఐటీలు, బీహెచ్ఈఎల్ వంటి మహారత్న సంస్థలు, బహుళజాతి కంపెనీలలో ఇంటర్న్‌షిప్‌లు పొందేందుకు విద్యార్థులను కళాశాల నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులకు సాంకేతిక రంగంపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమల పని విధానంపై అనుభవం లభిస్తుందని, ఇది తుది సంవత్సరం ప్లేస్‌మెంట్లలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకునేలా సహకరించిన ప్రొఫెసర్ డా. ముప్పా లక్ష్మణరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి ప్రముఖ విద్యా సంస్థల్లో విద్యార్థులు అవకాశాలు పొందడం కళాశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, కళాశాల అందిస్తున్న నాణ్యమైన శిక్షణ ఫలితంగానే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎం.ఎం. రాయుడు మాట్లాడుతూ, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఇంటర్న్‌షిప్‌లు ఎంతో ఉపయోగకరమన్నారు. ఐఐటీ తిరుపతి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై లోతైన అవగాహన పెంపొందించుకుంటారని తెలిపారు. విద్యార్థినుల ఈ విజయంపై కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సాగర్ నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి

### -అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరం -జిల్లా కలెక్టర్ రాజాబాబు





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూన్ 01**

నాగార్జునసాగర్ నుంచి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించుకునేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చెప్పారు. సోమవారం ఆయన జె.పంగులూరు మండలంలోని రామకూరు గ్రామంలో నాగార్జునసాగర్ నుంచి వస్తున్న కాలువను పరిశీలించారు. ఎగువ నుంచి వస్తున్న నీటి పరిమాణము, ప్రవాహ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గంలోని అన్ని చెరువులను పూర్తిస్థాయి నింపాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండాలని, పొరుగు జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. జిల్లాలోకి వస్తున్న నీటి పరిమాణం, చెరువులను నింపుతున్న వివరాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఈ.ఈ.సతీష్, ఇతర అధికారులు ఉన్నారు.

## బాదినేనిపల్లి గ్రామంలో 36 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

**కొమరోలు పెన్ పవర్ జూన్ 1**

కొమరోలు మండలం బాదినేనిపల్లి గ్రామంలో 36 లక్షల రూపాయలు నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవనానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. బాదినేనిపల్లి పంచాయితీ సూరవారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలోనికి వెళ్ళటంతో అప్పట్లో బాగినేనిపల్లి గ్రామంలో సచివాలయం ఏర్పడలేదు. కాగా గ్రామస్తుల అభ్యర్థన మేరకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి బాదినేనిపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం భవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు . దీనితో రాష్ట్ర ప్రభుత్వం 36 లక్షల రూపాయలు మంజూరు చేసింది .ఆ నిధులతో గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు చేయుటకు వీలుగా సోమవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది .ఆ కార్యక్రమంలో ఎంపీపీ కామూరు అమూల్య, ఎంపీడీవో రమేష్ బాబు, మండల పరిషత్ ఏ ఈ ఈరయ్య, సూరవారిపల్లె గ్రామ సచివాలయ సిబ్బంది,బానేనిపల్లి గ్రామపంచాయతీ తెలుగుదేశం



పార్టీ నాయకులు,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ ముత్తుముల ఎల్లారెడ్డి ,బాదినేనిపల్లి గ్రామానికి చెందిన గిట్ట బాలయ్య , ఎర్రి బోయిన మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాతిరెడ్డిపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేత



**కొమరోలు పెన్ పవర్ జూన్ 1.**

కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి ఈనెల 2వ తేదీ మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో అమలు జరుగుతున్న ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాట్లలో భాగంగా తాతిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 2వ తేదీ కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, ఆ కారణంగా ఈనెల రెండవ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన తెలిపారు. కావున విద్యుత్ శాఖ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్1**

రాచర్ల పట్టణంలోని రాములవారి వీధి లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్నిఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం పరిశీలించి అక్కడి వసతులు, సమస్యల గురించి తెలుసుకున్నారు. చిన్నారులను పలకరిస్తూ సరదాగా గడిపారు వారి అందించే వసతుల గురించి చిన్నారుల భోజన పోషక విలువలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా రాచర్ల మండల ప్రముఖులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు క్వింటాకు 36 వేలు గిట్టుబాటు ధర కల్పించాలి

**పొన్నలూరు పెన్ పవర్ జూన్ 1**

క్వింటా పొగాకు 36 వేల రూపాయలు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలని సోమవారం మండలంలోని పొగాక రైతులు గుంటూరులో నిర్వహించిన రాయబారం కార్యక్రమానికి మండలములోని రైతులు ర్యాలీగా బయలుదేరారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్జీనియా పొగాకు కొనుగోలుకు రూ 500 కోట్ల కేటాయించాలని, సమైక్య ఎస్ టి సి, పొగాకు బోర్డు ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటూ గోపి, పల్లపోతు సురేంద్ర, కుంకు సురేష్ బాబు, అనుమోలు సురేష్, నేలపాటి మాధవరావు, కల్లూరి చెంచురామయ్య, కంచర్ల రామ్ కుమార్, నరాల మోహన్, నాదెళ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



